GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 11-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## ఆర్మీ అధికారుల అరెస్ట్ అవాస్తవం.. వదంతులు ప్రచారం చేయొద్దు..!

సికింద్రాబాద్‌లో ఆగస్టు 30న మద్రాస్ రెజిమెంట్‌లో ఆయుధాల చోరీ కలకలం రేపిన విషయం తెలిసిందే. అయితే.. ఈ కేసుకు సంబంధించి ముగ్గురు సీనియర్ ఆర్మీ అధికారులను అదుపులోకి తీసుకున్నారంటూ పత్రికల్లో, మీడియాలో, సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను భారత ఆర్మీ ఖండించింది. అధికారుల అరెస్ట్ వార్తలు నమ్మొద్దని, విచారణ కొనసాగుతోందని గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది సైన్యం. మద్రాస్ రెజిమెంట్‌లో ఆయుధాల చోరీ కేసులో ముగ్గురు అర్మీ అధికారుల అరెస్ట్ వార్తలు పూర్తిగా అవాస్తవం అని భారత సైన్యం తెలిపింది. 'ఆయుధాల చోరీకి సంబంధించి విచారణ జరుగుతోంది. కానీ, ముగ్గురు అదికారులను అరెస్ట్ చేశారనేది నిజం కాదు. ఇది పూర్తిగా ధ్రువీకరించని విషయం. ప్రస్తుతం ఈ కేసుపై సంబంధిత అధికారులు సంయుక్త విచారణ చేస్తున్నారు. అధికారిక వర్గాల నుంచి ధ్రువీకరించిన వార్తలనే పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాం. బాధ్యతాయుతమైన, సత్యపూరిత వార్తలను ప్రచురిచడంలో మీడియా పాత్రను మేము గౌరవిస్తాం. ఈ కేసు విషయంలో మీ సహకారంతో పాటు వాస్తవాలను వక్రీకరించకుండా రాయాలని కోరుతున్నాం' అని భారత సైన్యం విజ్ఞప్తి చేసింది.



CMC CYBERABAD MUNICIPAL CORPORATION

# సిఎంసి, రెవెన్యూ అధికారుల మౌనం వెనుక మర్మమేంటి..?



క్రైమ్ మిర్రర్, తెలంగాణ స్టేట్ బ్యూరో: రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి మండలంలో ఖాజాగూడ లోని సర్వే నంబర్ 27/1 చుట్టూ అనుమానాస్పదంగా మారిన భూ వ్యవహారంపై వరుస ప్రశ్నలు తలెత్తుతున్నా.. నిర్మాణం విషయంలో సంబంధిత సిఎంసీ అధికారుల స్పందన మాత్రం కనిపించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూమి హక్కులు, సేల్ డీడ్లు, అగ్రిమెంట్లు, LRS, కోర్టు ఉత్తర్వులపై ప్రశ్నలు ఉన్న సమయంలోనే భారీ నిర్మాణం కొనసాగుతుండటం చర్చనీయాంశంగా మారింది.




**నిర్మాణం వెనుక నిజాలు ఏమిటి?**

- ఆ బిల్డర్ ముందు అధికారుల 'సలాం' ఎందుకు..?
- కోర్టు కేసుల్లేవు.. బిల్డింగ్ పర్మిషన్లూ లేవు..! మరి 27/1లో ఈ భారీ భవనం ఎలా..?
- మా వెనుక పెద్దోళ్లున్నారు.. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు" అన్న ధీమా వెనుక ఎవరు..?
- అసలు ఆ బిల్డింగ్ వెనుక ఉన్న 'పెద్ద బిల్డర్' ఎవరు..?
- నకిలీ పత్రాలు సృష్టించడానికి సహకరించి అధికారులు ఏవరు..?
- తదుపరి కథనంలో మరిన్ని ఆధారాలతో మీ ముందుకు...



2లో

నిఘా వ్యవస్థ నిద్రిస్తే... క్రైమ్ మిర్రర్ కాపుకస్తుంది..

## జీహెచ్ఎంసి, రెవిన్యూ అధికారుల మౌనం

# వెనుక మర్మమేంటి..?

**కాసుల కక్కుర్తికే బిల్డింగ్ కనిపించడం లేదా..?**

ప్రజలకు కనిపిస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణం అధికారులకు మాత్రం కనిపించడం లేదా..? నిర్మాణ అనుమతి ఉందా..? ఉంటే ఎవరు ఇచ్చారు..? ఏ పత్రాల ఆధారంగా ఇచ్చారు..? భూమి యాజమాన్యాన్ని ధృవీకరించారా..? ప్రభుత్వ భూమి అనే వాదనలు ఉన్న చోట నిర్మాణ అనుమతులు ఎలా వచ్చాయన్నదే అసలు ప్రశ్న.

**ఎమ్మార్వో ఆర్టిఐ సమాధానంతో క్లారిటీ..!?**

సర్వే నంబర్ 27/1కు సంబంధించి శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయానికి సమాచార హక్కు చట్టం కింద అడిగిన వివరాలకు ఇచ్చిన సమాధానంలో.. సదరు భూమి ప్రభుత్వ భూమిగా ఉన్నట్లు, ఆ భూమికి సంబంధించి కోర్టు కేసులు లేవని, బిల్డింగ్ పర్మిషన్లు/అనుమతులు లేవని అధికారులు పేర్కొన్నట్లు సమాచారం. ఇదే ఇప్పుడు అసలు ప్రశ్నగా మారింది. ప్రభుత్వ భూమి అని రెవెన్యూ శాఖ ఆర్టిఐ లో చెబుతుంటే.. కోర్టు కేసులు లేవని అధికారులు చెబుతుంటే.. బిల్డింగ్ పర్మిషన్లు లేవని చెబుతుంటే.. మరి అక్కడ ఇంత భారీ నిర్మాణం ఎలా జరుగుతోంది..?


**"మా వెనుక పెద్దోళ్లు ఉన్నారు.. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు"..?**

ఈ భూ వ్యవహారంతో సంబంధం ఉన్న కొందరు వ్యక్తులు తమకు పెద్దల అండ ఉందంటూ, అధికారులు కూడా ఏమీ చేయలేరంటూ చెప్పుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ 'పెద్దోళ్లు' ఎవరు..? అధికారులపై ప్రభావం చూపుతున్నది ఎవరు..? నిర్మాణం వెనుక అసలు బలమైన వ్యక్తి ఎవరు..? ఇవి కేవలం ప్రచారమైతే అధికారులు ఖండించాలి. నిజమైతే విచారణలో బయటపడాలి.

**అసలు ఆ బిల్డర్ ఎవరు..?**

ఇంత వివాదం నడుస్తున్న భూమిపై నిర్మాణం చేపడుతున్న బిల్డర్/డెవలపర్ ఎవరు..? ఆయనకు ఈ భూమిపై హక్కు ఎలా వచ్చింది..? ఆ హక్కుకు మదర్ డాక్యుమెంట్ ఏమిటి..? సేల్ డీడ్‌కు ఆధారం ఏమిటి..? ఎల్ఆర్ఎస్ లో ఏ పత్రాలు సమర్పించారు..? కోర్టు ఆర్డర్లు చూపిస్తే అవి అసలు కోర్టు రికార్డులతో సరిపోతున్నాయా..? పత్రాలు క్లీన్‌గా ఉంటే.. వాటిని బయటపెట్టడానికి అభ్యంతరం ఏమిటి..?

**కోర్టు ఆర్డర్లు.. సేల్ డీడ్లు.. అసలు నిజం తేల్చేదెవరు..?**


एक सौ रुपये RS. 100
ONE HUNDRED RUPEES
रु. 100
भारत INDIA
INDIA NON JUDICIAL
SCANNED
తెలంగాణ तेलंगाना TELANGANA
S.No 555 Date 08/02/2020
Sold to D. Shiva Shankar
S/o D/o W/o D. Janggaiah
For Whom Self Hyd
Y 447197
B. HEMANTH KUMAR REDDY
LICENCED STAMP VENDOR
LIC. No. 15-10-052/2019
Plot No. 97, Khanammet, Kondapur,
Serilingampally Mandal,
RANGA REDDY DIST.
PHONE No: 9398879802

SALE DEED

This Deed of Sale, hereinafter be referred as Sale Deed is made and executed on this 16th day of March 2020 at Hyderabad, by

1. Sri. Dundigalla Ashok, s/o. (late) D.Mysaiah, aged about 55 years, Occupation: Employee,
2. Sri. D. Yadgiri, s/o. D. Ashok, aged about 29 years, Ocupation: Service,
3. Sri. D. Rajesh, s/o. D. Ashok, aged about 25 years, Ocupation: Service,
4. Sri. D. Naresh, s/o. D. Ashok, aged about 29 years, Ocupation: Service

**అసలు ఆ బిల్డర్ ఎవరు..?**

ఇంత వివాదం నడుస్తున్న భూమిపై నిర్మాణం చేపడుతున్న బిల్డర్/డెవలపర్ ఎవరు..? ఆయనకు ఈ భూమిపై హక్కు ఎలా వచ్చింది..? ఆ హక్కుకు మదర్ డాక్యుమెంట్ ఏమిటి..? సేల్ డీడ్‌కు ఆధారం ఏమిటి..? ా=ాలో ఏ పత్రాలు సమర్పించారు..? కోర్టు ఆర్డర్లు చూపిస్తే అవి అసలు కోర్టు రికార్డులతో సరిపోతున్నాయా..? పత్రాలు క్లీన్‌గా ఉంటే.. వాటిని బయటపెట్టడానికి అభ్యంతరం ఏమిటి..?

ఖాజాగూడ సర్వే నంబర్ 27కు సంబంధించి ప్రభుత్వ భూమి అన్న వాదనలతో పాటు, కొన్ని న్యాయపరమైన రికార్డుల్లో అది ప్రైవేట్ భూమి అన్న వాదన కూడా కనిపిస్తోంది. అందుకే ఎవరి మాట నిజమో తేల్చేది ప్రచారం కాదు.. అసలు రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ రికార్డులు, కోర్టు రికార్డులే..

**కోర్టు ఆర్డర్ పేరుతో పత్రాలు ఉన్నాయా..?**

ఇప్పటికే ఈ వ్యవహారంలో కోర్టు ఆర్డర్లు, సేల్ డీడ్లు, అగ్రిమెంట్లు అంటూ పలు పత్రాల ప్రస్తావన తెరపైకి వచ్చింది. కానీ ఎమ్మార్వో ఆర్టీఐ సమాధానంలో సర్వే నం.27/1పై కోర్టు కేసులు లేవని పేర్కొన్నట్లయితే.. మరి భూమిపై హక్కుల కోసం చూపిస్తున్న కోర్టు పత్రాలు ఏ కేసుకు సంబంధించినవి..? ఆ కోర్టు ఆర్డర్ల అసలు రికార్డులు ఎక్కడ..? ఏ కోర్టు ఇచ్చింది..? కేసు నంబర్ ఏమిటి..? సర్వే నంబర్ 27/1 ఆ ఉత్తర్వుల్లో ఉందా..? పత్రాలు నిజమైనవే అయితే సంబంధిత శాఖలు వాటిని అధికారికంగా ధృవీకరించాలి. పత్రాలు నకిలీవని తేలితే.. ఎవరు తయారు చేశారు? ఎవరు ఉపయోగించారు? ఎవరి ప్రయోజనం కోసం ఉపయోగించారు? అన్నదానిపై విచారణ జరగాల్సిందే.

"ప్రభుత్వ భూమి అయితే భవనం ఎలా..? పర్మిషన్ లేకపోతే నిర్మాణం ఎలా..?"

ఖాజాగూడ సర్వే నంబర్ 27/1 వ్యవహారంలో ఇప్పుడు ఈ రెండు ప్రశ్నలే కీలకంద సమాధానం వాస్తవమైతే.. నిర్మాణంపై చర్యలు ఎప్పుడు? నిర్మాణం చట్టబద్ధమే అయితే.. దానికి ఆధారమైన పత్రాలు ఎక్కడ? అధికారుల మౌనం వీటిలో ఏ ప్రశ్నకూ సమాధానం ఇవ్వడం లేదు. మరి ఈ మౌనం వెనుక అసలు మర్మమేంటి..?

సేల్ డీడ్‌కు ఆధారం ఏమిటి..?

ప్రభుత్వ భూమిగా రెవెన్యూ శాఖ చెబుతున్న సర్వే నంబర్‌పై ప్రైవేట్ వ్యక్తుల పేర్లతో సేల్ డీడ్లు ఎలా వచ్చాయి అన్నదే మరో కీలక ప్రశ్న. మదర్ డాక్యుమెంట్ ఏది..? లింక్ డాక్యుమెంట్లు ఎక్కడ..?రిజిస్ట్రేషన్ సమయంలో భూమి ప్రభుత్వ భూమి కాదా అని పరిశీలించారా..? ఒకవేళ పరిశీలించి ఉంటే.. ప్రభుత్వ భూమిపై ప్రైవేట్ హక్కులు ఎలా ఏర్పడ్డాయో రిజిస్ట్రేషన్ అధికారులు వివరించాలి. కంటిన్యూషన్ కొనసాగుతుంది...

**తదుపరి కథనంలో మరిన్ని ఆధారాలతో మీ ముందుకు...**

### సిఎంసి అధికారులు సమాధానం చెప్పాల్సిందే..

- 27/1లో నిర్మాణానికి పర్మిషన్ ఉందా?
- ఉంటే పర్మిషన్ నంబర్ ఏమిటి?
- భూమి టైటిల్‌ను ఎవరు ధృవీకరించారు?
- సేల్ డీడ్లు, లింక్ డాక్యుమెంట్లు పరిశీలించారా?
- కోర్టు ఆర్డర్ల అసలు కాపీలను ధృవీకరించారా?
- నిర్మాణంపై ఇప్పటివరకు ఏమైనా తనిఖీ చేశారా?
- ఉల్లంఘనలు ఉంటే చర్యలు ఎందుకు లేవు?

## ఇవి తింటే.. ఆసుపత్రికే

**కుళ్లిన మాంసం.. బూజుపట్టిన చికెన్ మురిగిపోయిన కూరగాయలు**

**టీజీ సేఫ్ దాడుల్లో దారుణాలు వెలుగులోకి**

**మరో 46 ఆహార కేంద్రాల్లో తనిఖీలు**

కుల్లిపోయిన మాంసం.. బూజుపట్టిన చికెన్.. మురిగిపోయిన కూరగాయలు.. ఈగలు, బొద్దింకలు, ఎలుకలతో సహవాసం చేస్తున్న వంటశాలలు.. అపరిశుభ్రమైన పరిసరాలు.. ఇదీ గ్రేటర్ పరిధిలోని పలు హోటళ్లు, దాబాలు, బేకరీలు, బిర్యానీ సెంటర్లు, స్వీట్ షాప్‌ల దుస్థితి. పెద్ద అక్షరాలతో నోరూరించే ఆకర్శనీయమైన బోర్డులు, గుమగుమలాడే వాసనలతో భోజన ప్రియలను ఆకర్శిస్తున్న హోటళ్లు, రెస్టారెంట్లు, బిర్యానీ సెంటర్లు, బేకరీలలో నిర్వాహకులు ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి, ఆహార భద్రత నియమాలను తుంగలో తొక్కేసి ధనార్జనే ధ్యేయంగా జనం ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. +వశీస్త్రతీఖుజూష్ట్రఱఎ =వటవతీవఅఎవ ఏ హోటల్‌కు వెళ్లి చూసినా కుల్లిన మాంసం.. మురిగిపోయిన కూరగాయలు.. కలుషిత ఆహార పదార్థాలు.. టీజీ–సేఫ్ నిర్వహిస్తున్న దాడుల్లో ఒక్కొక్కటిగా ఆహార సంస్థల నిర్వాహకుల దారుణాలు బయట పడుతున్నాయి. అయితే ఇవి అధికారుల దాడుల్లో చిక్కిన మచ్చుక కొన్ని ఘటనలు మాత్రమే. తనిఖీలకు నోచుకోని బడాబాబులు, అమాత్యులు, అక్రమార్కుల కబంద హస్తాల్లో ప్రజల ఆరోగ్యాన్ని కుల్లబొడుస్తున్న హోటళ్లు, దాబాలు, బేకరీలు, బిర్యానీ సెంటర్లు మరెన్నో.

**తాజా తనిఖీల్లో..**

గురువారం రోజు రాష్ట్ర వ్యాప్తంగా 46 రెస్టారెంట్లు, బేకరీలు, దాబాలు, హోటళ్లు, స్వీట్ షాపులు, హాస్టళ్లపై టీజీ–సేఫ్ బృందాలు నిర్వహించిన తనిఖీలలో పలు ఆహార సంస్థల్లో కలుషితమైన, కుళ్లిపోయిన మాంసం, కూరగాయలు వంటివి బయటపడ్డాయి. మరికొన్ని హోటళ్లు, బేకరీలు, బిర్యానీ సెంటర్లలో బొద్దింకలు, ఈగలు, ఎలుకల బెడద ఉన్నట్లు గుర్తించారు. పలు చోట్ల పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోవడంతో పాటు రికార్డుల నిర్వహణలోనూ లోపాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

**దుర్గంధమైన ఫ్రిజ్‌లు**

కొన్ని ఆహార సంస్థల్లో రిఫ్రిజిరేటర్లను అపరిశుభ్రంగా నిర్వహిస్తున్నట్లు టీజీ సేఫ్ అధికారులు గుర్తించారు. శాఖాహార, మాంసాహార పదార్థాలను సరైన విధంగా వేరు చేయకపోవడం, ఆహార పదార్థాలకు లేబుల్స్ ఏర్పాటు చేయకపోవడం వంటి ఉల్లంఘనలు బయటపడ్డాయి. గడువు ముగిసిన ఆహార పదార్థాలు, పురుగుల బారిన పడిన ఆహార పదార్థాలు కూడా గుర్తించినట్లు టీజీ–సేఫ్ అధికారులు





# చిల్వకోడూర్-1 వ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా 'పోషణ మాసం' వేడుకలు

జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్) మహిళలు మరియు పిల్లల్లో పోషకాట లోపాన్ని నివారించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించడమే లక్ష్యంగా గొల్లపల్లి సెక్టార్ పరిధిలోని చిల్వకోడూర్-1వ అంగన్వాడి కేంద్రంలో 'పోషణ మాసం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ పద్మజ మాట్లాడుతూ.. మహిళలు ఎక్కువగా రక్తహీనత (అనీమియా) బారిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని నివారించడానికి గర్భిణీలు, బాలింతలు మరియు కిశోర బాలికలు ప్రత్యేక శ్రద్ధతో మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. రోజూ తీసుకునే ఆహారంలో తాజా కూరగాయలు, ఆకుకూరలు, పాలు, పండ్లు మరియు మొలకెత్తిన గింజలను విధిగా భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ జానకి మాట్లాడుతూ.. నేటి ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యం కోసం మన సాంప్రదాయ ఆహారమైన చిరుధాన్యాలకు (మిల్లెట్స్) పెద్దపీట వేయాలని కోరారు. రోజువారీ భోజనంలో మిల్లెట్స్ ని చేర్చుకోవడం ద్వారా శరీరానికి రోగ నిరోధక శక్తితో పాటు కావలసిన పోషకాలు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, నర్మద, గంగాభవాని, ఆశా వర్కర్లు, స్థానిక గ్రామస్తులు, అలాగే పెద్ద సంఖ్యలో గర్భిణీలు, బాలింతలు మరియు కిశోర బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పోషకాహారమే చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాట

గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పోషకాహారంపై అవగాహన

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి : పోషకాహార లోపాన్ని నివారించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న జాతీయ పోషణ మాసం సందర్భంగా సుభాష్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం అంగన్వాడీ టీచర్ అలివేలు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన కల్పించారు..గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో పోషణ మాసం కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు రోజువారీ ఆహారంలో పోషక విలువలున్న పదార్థాలను చేర్చుకోవాలని సూచించారు. పాలు, గుడ్లు, ఆకుకూరలు, కూరగాయలు, తాజా పండ్లు, చిరుధాన్యాలు తదితర ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారుల ఎదుగుదలకు అవసరమైన పోషకాలు అందేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో శారద, సాబేర, హీనా, షాహీన్, షబానా తదితరులు పాల్గొన్నారు.




# సాయి నగర్ కాలనీలో ఘనంగా గణేష్ ఆగమన్ కార్యక్రమం

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు సాయి నగర్ కాలనీలో యువ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఆగమన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మడపథీ చంద్రమౌళి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో, ఐక్యతతో నిర్వహించుకోవాలని సూచించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. యువత సమాజంలో సానుకూల మార్పుకు ముందుండాలని, పండుగలను సంప్రదాయబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. గణేష్ ఆగమన్ కార్యక్రమంలో భక్తులు, యువత ఉత్సాహంగా పాల్గొని గణనాథుడికి ఘన స్వాగతం పలికారు. కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునందన్ రెడ్డి, ప్రశాంత్, రాజేశ్వర్ గౌడ్ పాల్గొన్నారూ.



# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

గుండాలలో ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు

గుండాల, సెప్టెంబర్ 10 (క్రైమ్ మిర్రర్): తెలంగాణ సాయుధ పోరాటంలో అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు కొడపర్తి భాస్కర్ మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ సాగించిన వీరోచిత పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడే వారికి మార్గదర్శకమన్నారు. ఆమె పోరాట పటిమను స్మరించుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. అణచివేతకు ఎదురొడ్డి నిలిచిన ఐలమ్మ ధైర్యసాహసాలు, ఆత్మగౌరవం నేటి సమాజానికి కూడా ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా, పోడిశెట్టి వెంకన్న, సుదగాని రామచంద్రయ్య, సీపీఎం జిల్లా నాయకులు మాదేపురం రాజు, పోతరబోయిన సత్యనారాయణ, ఎండి ఖలీల్, సింగిల్ విండో డైరెక్టర్ నాగరాజు, రజక సంఘం నాయకులు వట్టిపల్లి రాజయ్య, నరసింహ, సింగారం రమేష్, సోమసాయిలు తదితరులు పాల్గొన్నారు.



# శంకర్‌పల్లిలో విషాదం.. శ్రీ ఐరా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆటో డ్రైవర్ మృతి

ఆసుపత్రి ముందు బంధువుల ఆందోళన.. రంగంలోకి దిగిన పోలీసులు

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : శంకర్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీ ఐరా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ ఆటో డ్రైవర్ మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ కుటుంబ సభ్యుడు మృతి చెందాడని ఆరోపిస్తూ మృతుడి బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కంది మండలం ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన పెంటోళ్ల నరేష్ కుమార్ (40) వృత్తిరీత్యా ఆటో డ్రైవర్. నరేష్ కుమార్‌కు తండ్రి అనంతరాములు, తల్లి లక్ష్మీ ఉన్నారు. తండ్రి కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నరేష్ కుమార్‌కు భార్య శిరీష, కుమారుడు మనీదీక్షిత్, కుమార్తె ప్రణీత ఉన్నారు. బుధవారం ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో నరేష్ కుమార్‌కు ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన శంకర్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీ ఐరా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో సకాలంలో సరైన వైద్యం అందించలేదని, వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే నరేష్ కుమార్ మృతి చెందాడని మృతుడి బంధువులు ఆరోపించారు. తమ కుటుంబ సభ్యుడిని కాపాడేందుకు తగిన వైద్య చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నరేష్ కుమార్ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న బంధువులు ఆసుపత్రి ఎదుటకు




చేరుకుని తీవ్ర ఆందోళన చేపట్టారు. ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న శంకర్‌పల్లి పోలీసులు వెంటనే ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న మృతుడి బంధువులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యం జరిగిందా? లేక ఇతర వైద్య కారణాలతో మృతి సంభవించిందా? అనే విషయాలు పోలీసుల దర్యాప్తు, వైద్య నివేదికల అనంతరం తేలాల్సి ఉంది.

# రిజర్వాయర్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

**ఎకరాకు రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రిజర్వాయర్ నిర్మాణం కోసం వ్యవసాయ భూములు కోల్పోతున్న అజిలాపూర్ గ్రామ భూ నిర్వాసిత రైతులకు తగిన భూమి ధరతో పాటు న్యాయమైన పరిహారం అందించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రైతులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అజిలాపూర్ గ్రామంలో రిజర్వాయర్ నిర్మాణం కోసం ప్రభుత్వం భూసేకరణ చేపట్టడంతో పలువురు రైతులు తమ వ్యవసాయ భూములను కోల్పోతున్నారని వారు తెలిపారు. తమ కుటుంబాలకు ప్రధాన జీవనాధారమైన భూములను కోల్పోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉట్కూర్ గ్రామ భూ నిర్వాసితులకు ఎకరాకు రూ.20 లక్షల పరిహారం కేటాయించిన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అదే విధంగా అజిలాపూర్ భూ నిర్వాసిత రైతులకు కూడా ఎకరాకు రూ.20 లక్షల చొప్పున పరిహారం చెల్లించి భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తగిన పరిహారం అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని రైతులు విజ్ఞప్తి చేశారు..కార్యక్రమంలో భూ నిర్వాసిత రైతులు ప్రవీణ్, వెంకట్, శివకుమార్, జంగయ్య, వెంకటయ్య, గణేష్, సురేష్, నరసింహ, అంజయ్య, శేఖర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల అరెస్టులపై ఆగ్రహం

**అక్రమ అరెస్టులతో విపక్షాల గొంతు నొక్కుతున్నారంటూ ఆ పార్టీ నేతల మండిపాటు**




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టుల పేరుతో అదుపులోకి తీసుకోవడాన్ని ఆ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, క్రియాశీల కార్యకర్తలను ముందస్తు అరెస్టుల పేరుతో పోలీసులు వేధించడం దుర్మార్గమని పేర్కొన్నారు. అర్ధరాత్రి వేళల్లో ఇళ్లకు వెళ్లి, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పోలీస్ స్టేషన్లకు తరలించడం చట్టవిరుద్ధమని ఆరోపించారు. పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తూ విపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. శాంతియుతంగా ప్రజా సమస్యలపై ఆందోళనలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయడం ద్వారా ప్రజా ఉద్యమాలను అడ్డుకోలేరని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం గౌరవించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో అరెస్టయిన వారిలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గౌని లాలయ్య గౌడ్, మాజీ ఎంపీపీ జర్పుల జైపాల్ నాయక్, మండల నాయకుడు పబ్బు యదయ్య, మాజీ ఎంపీటీసీ కొప్పుల వెంకటయ్య, ఇర్విన్ గ్రామ అధ్యక్షుడు జెల్ల శేఖర్, మలిదశ ఉద్యమ నాయకుడు చిత్తాపురం అనిల్ ఉన్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

# యువతకు ఉద్యోగావకాశాలే లక్ష్యం.. సుంకిరెడ్డి జాబ్ డ్రైవ్

**తుక్కుగూడలో ఎలక్ట్రానిక్ కంపెనీలో ఇంటర్వ్యూలు..**

**కల్వకుర్తి నియోజకవర్గం నుంచి 35 మంది హాజరు**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ డ్రైవ్‌లు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో నిర్వహించిన ఉద్యోగ ఇంటర్వ్యూల కార్యక్రమానికి గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి మొత్తం 35 మంది నిరుద్యోగ యువత ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వెల్దండ మండలం నుంచి 11 మంది, కల్వకుర్తి మండలం నుంచి 7 మంది, ఆమనగల్ మండలం నుంచి 16 మంది, తలకొండపల్లి మండలం నుంచి ఒకరు ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ డ్రైవ్‌లను నిరంతరంగా కొనసాగిస్తామని తెలిపారు. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు అందుబాటులోకి వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అర్హత, నైపుణ్యాలకు అనుగుణంగా లభించే ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు వీర, మహేష్, ఐక్యత ఫౌండేషన్ సభ్యుడు చంద్రశేఖర్, ఇంటర్వ్యూకు హాజరైన నిరుద్యోగ యువత పాల్గొన్నారు.



## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం



**వనపర్తి సెప్టెంబర్ 10 క్రైమ్ మిర్రర్:** వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ప్రకృతికి హాని కలగకుండా మన సంప్రదాయాన్ని కాపాడుకుందామని కుమ్మర సంఘం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యవంశం పరుశరాముడు అన్నారు. ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ .వనపర్తి జిల్లాలో ప్రతి మండలంలో. మట్టి గణపతి విగ్రహాలు తక్కువ ధరలకు దొరుకుతున్నాయి,మన సాంప్రదాయం.మట్టి తో తయారు చేసిన గణపతిని పూజిద్దాం.ప్రకృతిని కాపాడుదాం.మట్టి గణపతిని ప్రతిష్ఠిద్దాం. వివిధ రకాల రసాయనాలతో తయారు చేసే విగ్రహాల వల్ల చెరువులలో, కుంటలలో, . నదిలలో, విగ్రహాలను వేసినప్పుడు.చేపలు జంతువులు నీళ్లు తాగేటప్పుడు అనారోగ్యం పాలుఅవుతాయి. కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుంది మన భక్తి వల్ల మరొకరికి ముప్పు వాటిల్లడం మంచిది కాదు ఈ చిన్న విషయాన్ని అర్థం చేసుకుంటే చాలు. మట్టి గణపతిని మట్టి గణపతి కోసం గట్టి సంకల్పం తీసుకోవచ్చు, గొప్పలకు పోయి కెమికల్ తో తయారు చేసిన గణేష్ విగ్రహాలను తెచ్చి.మనకు మనమే నష్టం చేసుకునే కంటే. తక్కువ ధరలతో మట్టి గణేష్ విగ్రహాలతో అంగరంగ వైభవంగా పండగ చేసుకుందాం. పర్యావరణం పరిరక్షణపై ప్రపంచవ్యాప్తంగా విస్తృత చర్చ జరుగుతుంది. దీనికి అంత ప్రధానిత వచ్చిందంటే మన వల్ల ఎంత నష్టం జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు, మానవులు పూర్వకాలంలో మట్టి కుండలో వంటలు చేసుకున్న రోజుల లో మనుషులు ఆరోగ్యంగా బ్రతికేవారు, ఇప్పుడు స్టీలు ,సిల్వర్ పాత్రలో వండుకొని తిని అనారోగ్యాలతో బాధపడుతున్నారు. మట్టి కుండలు వాడండి. మట్టి గణేష్ విగ్రహాలకు పూజిద్దాం. పర్యావరణాన్ని కాపాడుకుందాం.

# కరెంట్ కోతలపై రైతుల రాస్తారోకో



పంటలు ఎండిపోతున్నాయంటూ శ్రీశైలం--హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆందోళన

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ రైతులు రోడ్డెక్కారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామపంచాయతీ పరిధిలో వ్యవసాయానికి త్రీఫేజ్ విద్యుత్ సక్రమంగా అందడం లేదని నిరసిస్తూ రైతులు శ్రీశైలం--హైదరాబాద్ జాతీయ రహదారిపై గురువారం రాస్తారోకో నిర్వహించారు. దీంతో కొద్దిసేపు రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వ్యవసాయంతో పాటు గృహ అవసరాలకు 24 గంటల విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రోజురోజుకూ విద్యుత్ కోతలను పెంచుతోందని రైతులు ఆరోపించారు. ప్రస్తుతం రోజుకు సుమారు ఆరు గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా అవుతోందని, దీంతో పంటలకు సాగునీరు అందక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు వర్షాలు లేక పంటలు ఎండిపోతుండగా, మరోవైపు విద్యుత్ కోతలు తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. సీఎం సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లికి చెందిన రైతులు సైతం తాండ్ర రైతులకు మద్దతు ప్రకటిస్తూ రహదారిపై ధర్నాలో పాల్గొన్నారు. రైతుల ఆందోళనకు బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా తక్కువ వర్షపాతం నమోదైందని, ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తగ్గడంతో విద్యుత్ ఉత్పత్తి తగ్గిందని తెలిపారు. అదే సమయంలో విద్యుత్ డిమాండ్ కూడా గణనీయంగా పెరిగిందన్నారు. గతంలో వ్యవసాయానికి 16 గంటల విద్యుత్ సరఫరా చేశామని, ఇటీవల 12 గంటలు కొనసాగించామని, ప్రస్తుతం 9 గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని వివరించారు. రైతుల రాస్తారోకో విషయం తెలుసుకున్న విద్యుత్ అధికారులు, పోలీసులు అక్కడికి చేరుకుని రైతులతో చర్చించారు. విద్యుత్ సరఫరాపై పరిస్థితిని వివరించి నచ్చజెప్పడంతో రైతులు తమ ఆందోళనను విరమించారు.



# ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎండీ ఫరీద్

**ఆమనగల్‌లో ఘన సన్మానం..**

**విద్యార్థుల సమస్యలపై పోరాటానికి గుర్తింపు**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఎన్ఎస్‌యూఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆమనగల్ పట్టణానికి చెందిన ఎండీ ఫరీద్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ ఆయనకు నియామక పత్రాన్ని అందజేసింది. ఈ నియామకం సందర్భంగా ఆమనగల్ పట్టణ కేంద్రంలో కేఎన్ఆర్ సేవాదళం ఆధ్వర్యంలో ఎండీ ఫరీద్‌ను ఘనంగా సన్మానించారు. పూలబొకే అందించి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఫరీద్ చేసిన పోరాటాలను పార్టీ గుర్తించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించడం సంతోషకరమన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు ఎండీ ఫరీద్ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో శీను నాయక్, పూసల పరమేష్, అనిల్, అంబులెన్స్ శీను, పురుషోత్తం, సలీం, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కేఎన్ఆర్ సేవాదళం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మట్టి గణపతులతో కౌన్సిలర్ మంజుల మధు వినూత్న సందేశం

**14వ వార్డులో 175కుపైగా కుటుంబాలకు సొంత ఖర్చులతో మట్టి వినాయకుల పంపిణీ**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మట్టి వినాయకులను పూజించాలని కోరుతూ 14వ వార్డు కౌన్సిలర్ బావండ్ల మంజుల మధు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వినాయక చవితిని పురస్కరించుకొని గురువారం వార్డులోని 175కుపైగా కుటుంబాలకు మట్టి గణపతుల విగ్రహాలను ఆమె సొంత ఖర్చులతో కొనుగోలు చేసి గడపగడపకు వెళ్లి అందజేశారు. ప్రతి సంవత్సరం మట్టి వినాయకులను పంపిణీ చేస్తూ వస్తున్న సంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా కొనసాగించారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని, ప్రకృతి పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. కాలనీలోని ప్రతి కుటుంబాన్ని స్వయంగా కలుసుకొని మట్టి గణపతులను అందించడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడే బాధ్యతను గుర్తు చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు, కాలనీవాసులు వీరారెడ్డి, జీవబ్రహ్మం, విష్ణువర్ధనాచారి, మల్లేష్ యాదవ్, దేమర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక సేవలో యువ శౌర్య సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు రవీందర్ లంటు యాదవ్ కు గోల్డెన్ నంది పురస్కారం

**శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా గోల్డెన్ నంది అవార్డు స్వీకరణ**

**క్రైమ్ మిర్రర్, శంకర్‌పల్లి:** సామాజిక సేవలో విశిష్ట సేవలు అందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న యువ శౌర్య సేనకు ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ సోషల్ సర్వీస్ గోల్డెన్ నంది పురస్కారం లభించింది. యువ శౌర్య సేన వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్ లంటు యాదవ్ ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో అమేచూర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అవార్డ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో అమర్ సింగ్, కేశవ్ గౌడ్ చేతుల మీదుగా రవీందర్ లంటుకు గోల్డెన్ నంది పురస్కారాన్ని ప్రదానం చేశారు. అనంతరం శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా కూడా రవీందర్ లంటు గోల్డెన్ నంది అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా యువ శౌర్య సేన ప్రతినిధులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

### సేవా కార్యక్రమాలకు గుర్తింపు

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. సమాజ సేవను లక్ష్యంగా చేసుకుని యువతను చైతన్యపరుస్తూ, ప్రజలకు వివిధ రూపాల్లో సేవలు అందిస్తున్న యువ శౌర్య సేనకు గోల్డెన్ నంది పురస్కారం లభించడం అభినందనీయమన్నారు. యువత సామాజిక బాధ్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని, యువ శౌర్య సేన చేస్తున్న సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు.




యువ శౌర్య సేన వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్ లంటు యాదవ్ నాయకత్వంలో సంస్థ సామాజిక సేవతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యువతలో ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా యువ శౌర్య సేన ఉపాధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి గోల్డెన్ నంది పురస్కారం అందించడం తమకు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునందన్ రెడ్డి, శంకర్పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మడపతి చంద్రమౌళి, శ్రీకాంత్, మొహమ్మద్ అస్సలాం, యువ శౌర్య సేన టీం పాల్గొన్నారు




## వీరనారి చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీయ

**అడిషనల్ కలెక్టర్ పాండు**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 10:** వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్ పక్కన ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా అదనపు కలెక్టర్ పాండు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలకు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటానికి సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు. ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పెత్తందారులపై తిరగబడ్డ ధీరవనిత చాకలి ఐలమ్మ.

**చాకలి ఐలమ్మ తెగువను తెలంగాణ సమాజం మరువదు.**

**తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు-దొడ్ల వెంకట్**

**క్రైమ్ మిర్రర్, సదాశివపేట:** చాకలి ఐలమ్మ తెగువను తెలంగాణ సమాజం మరువదు. ఈసందర్భంగా చాకలి ఐలమ్మ వర్ధంతి నీ పురస్కరించుకొని తెలంగాణ ప్రజాశక్తి పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూస్వాముల గుండెల్లో దడ పుట్టించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని చాకలి ఐలమ్మను యావత్ తెలంగాణ ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని,దొరలను గడిలనుంచి తరిమి కొట్టి అందరికీ భూమి కావాలని భూ నుంచి భూములను అందరికీ పంచిన చాకలి ఐలమ్మ ను అందరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అనంతరం రజక సంఘం నాయకులు పంచలింగాల రాజు మాట్లాడుతూ...తెలంగాణలో ప్రతి ఒక్కరికి భూమి ఉండాలని భూదానోద్యమాన్ని ప్రారంభించి ప్రతి ఒక్కరికి భూమిని పంచిన ధీరవనిత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు సిరిపురం శ్రీనివాస్ యాదవ్,వెంకటేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హాసన్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# బిఆర్ఐటి నుంచి జాతీయ స్థాయికి 50 హ్యాకథాన్ జట్లు

**360 జట్లతో రెండు రోజుల స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్--2026**

**వినూత్న సాంకేతిక పరిష్కారాలతో విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు**

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 10:** బివి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో నిర్వహించిన రెండు రోజుల స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్--2026 పోటీలు గురువారం ఘనంగా ముగిశాయి. సెప్టెంబర్ 9, 10 తేదీల్లో కళాశాలలోని ఈఎల్ఎన్ బ్లాక్ సెమినార్ హాల్లో ఈ పోటీలు నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, మేనేజర్ బాపిరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ హ్యాకథాన్లో మొత్తం 360 జట్లు పాల్గొన్నాయి. ఇందులో 74 హార్డ్వేర్, 286 సాఫ్ట్వేర్ జట్లు ఉన్నాయి. సివిల్, ఈసీఈ, సీఎస్ఈ, ఈఈఈ, మెకానికల్, ఐటీ, ఏఐఎంఎల్ తదితర విభాగాలకు చెందిన 2,160 మంది విద్యార్థులు, వారిలో 729 మంది విద్యార్థినులు పాల్గొని తమ సాంకేతిక ప్రతిభను ప్రదర్శించారు. స్మార్ట్ ఆటోమేషన్, గ్రీన్ టెక్నాలజీ, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ, హెల్త్కేర్, వ్యవసాయం తదితర రంగాల్లోని సామాజిక సమస్యలకు విద్యార్థులు వినూత్న సాంకేతిక పరిష్కారాలను రూపొందించి ప్రదర్శించారు. జ్యూరీ సభ్యులు సమగ్రంగా మూల్యాంకనం చేసిన అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 50 జట్లను జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్--2026 పోటీలకు ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే తెలిపారు. హ్యాకథాన్లో కళాశాలలోని అన్ని విభాగాల అధిపతులు పాల్గొని తమ విభాగాలకు చెందిన జట్ల ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహాన్ని అందిస్తూ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎస్పీ ఓసీ కోఆర్డినేటర్ డాక్టర్ యు. గణేష్ నాయుడు, టి.పి.ఒ డాక్టర్ జె. బంగార్రాజు, విద్యార్థి కోఆర్డినేటర్లు డి. లిఖిల్, ఎం. అచా సా గిడియాన్, కె. హిరణ్మయి, సిహెచ్. ఆశ్రిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు.




# శంకర్‌పల్లి మున్సిపాలిటీలో రూ.1.55 కోట్లతో సీసీ రోడ్లకు శంకుస్థాపన



**అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1 కోటి 55 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. 2వ వార్డు: రూ.70 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన. 6వ వార్డు: రూ.66 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన. పాత పోలీస్ స్టేషన్ పక్కన: రూ.19 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. శంకర్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తూ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణంతో ఆయా ప్రాంతాల ప్రజలకు రాకపోకల ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు.

**చాకలి ఐలమ్మకు నివాళులు**

అనంతరం తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమం లో శంకరపల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ , డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గోపాలరెడ్డి ,మునిసిపల్ వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి, మండల మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటరెడ్డి,చంద్రమౌళి , మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రమోహన్, శంకర్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యకులు బొల్లారం ప్రశాంత్ రెడ్డి,మోకీల సర్పంచ్ శేకర్,కౌన్సిలర్లు ఆనంద్,సంధ్య రాణి అశోక్,గిరిజ శేకర్,లలిత మోహన్ రెడ్డి, ఉషాకిరణ్ విజయ్,ప్రశాంత్,అఖిల యాదిరెడ్డి,గణేష్,ఫైముదా బేగం సమ్మి,అశోక్ కో ఆప్షన్ సభ్యులు బాలకృష్ణ రెడ్డి ,రజని శ్రీనివాస్, మహమూద్, మొయిన్ ,మాజీ సర్పంచ్ ప్రకాష్ గుప్తా,మాజీ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు ప్రశాంత్,సర్తాజ్ నాయకులు పొడువు శ్రీనివాస్,గోపాల్,సత్యం, బాలకృష్ణ,రాంరెడ్డి,అనంత్ రెడ్డి రజక సంఘం నాయకులు పట్టణ కాంగ్రెస్ ,కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు



# పేదల సంక్షేమమే లక్ష్యం.. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరాలి

**స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో పడకల్ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(తలకొండపల్లి):** కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, నిరుపేద కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పడకల్ గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వారికి అవసరమైన సహకారం అందిస్తామని ఆమె పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో గురువారం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, వార్డు సభ్యులతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజా సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా ప్రజలకు చేరవేయడంలో స్మార్ట్ రేషన్ కార్డులు కీలకంగా ఉపయోగపడతాయని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. పేదల సంక్షేమం, గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడమే తమ లక్ష్యమని సర్పంచ్ పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ, తమకు ఎంతో ఉపయోగకరమైన కార్డులను అందించినందుకు సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది, రేషన్ డీలర్లు, వార్డు సభ్యులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంసీ కమిషనర్‌కు విత్తన గణేష్ విగ్రహం అందజేసిన చిర్ర రవీందర్ యాదవ్....

**పర్యావరణ పరిరక్షణకు విత్తన గణేష్ ప్రోత్సాహం...**

**క్రైమ్ మిర్రర్ :** సైబరాబాద్ సైబరాబాద్ మున్సిపల్ కర్పొరేషన్ కమిషనర్ డా. జి. సృజనను తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు చిర్ర రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి విత్తన గణేష్ విగ్రహాన్ని అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా గణేష్ ఉత్సవాల్లో మట్టి, విత్తనాలతో రూపొందించిన విగ్రహాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విగ్రహాల నిమజ్జనం అనంతరం విత్తనాలు మొలకెత్తి మొక్కలుగా ఎదిగే విధంగా రూపొందించే విత్తన గణేష్ పర్యావరణ హితమైన సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుందని చిర్ర రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్థానిక నేతలు మిద్దెల మల్లారెడ్డి, గంగారాం, సంగారెడ్డి ప్రశాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పొలాల అమావాస్యకు ఎద్దుల పూజ ప్రత్యేకం..!!

- పల్లెల్లో కొనసాగుతున్న పూర్వీకుల సంప్రదాయం
- ఎద్దులను అలంకరించి ప్రత్యేక పూజలు
- పంటలు సమృద్ధిగా పండాలని రైతుల ఆకాంక్ష



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు గ్రామాల్లో పొలాల అమావాస్య పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. వ్యవసాయ ఆధారిత గ్రామీణ జీవనంలో పూర్వీకుల నుంచి కొనసాగుతున్న ఆచారాలను పాటిస్తూ మహిళలు పోలాలమ్మకు పూజలు నిర్వహించడంతో పాటు, రైతులు వ్యవసాయ పనుల్లో తమకు తోడుగా నిలిచే ఎద్దులను కూడా ప్రత్యేకంగా పూజించేందుకు సిద్ధమవుతున్నారు. పొలాల అమావాస్య సందర్భంగా రైతులు తమ ఎద్దులను శుభ్రంగా కడిగి, కొమ్ములకు రంగులు వేసి, పూలదండలు, అలంకరణలతో ముస్తాబు చేస్తారు. అనంతరం ఎద్దులకు ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యాలు సమర్పించి ఆశీర్వాదం కోరుతారు. సంవత్సరమంతా పొలాల్లో దుక్కి దున్నడం, వ్యవసాయ పనుల్లో రైతులకు అండగా నిలిచే ఎద్దులకు కృతజ్ఞత తెలిపే సంప్రదాయంగా ఈ పూజను గ్రామీణులు భావిస్తారు. జిల్లాలోని మహాదేవపూర్, కాటారం, పలిమెల, మహాముత్తారం, మల్హార్, భూపాలపల్లి తదితర మండలాల పరిధిలోని గ్రామాల్లో పండుగ వాతావరణం కనిపిస్తోంది. సూరారం, అంబటిపల్లి తదితర గ్రామాల్లోనూ కుటుంబ సభ్యులు, రైతులు కలిసి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇళ్ల వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండగా.. మరోవైపు రైతులు ఎద్దులను సిద్ధం చేసుకుంటుండటంతో గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యంత్రాల వినియోగం పెరిగినా పూర్వీకుల కాలం నుంచి వస్తున్న ఎద్దుల పూజ సంప్రదాయాన్ని కొనసాగించడం పల్లె సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోంది.

**పంట పొలాలతో అనుబంధం..**

రైతు జీవనంలో పశువులకు ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేసేలా పొలాల అమావాస్య పండుగలో ఎద్దుల పూజకు ప్రత్యేక స్థానం ఉందని గ్రామీణులు చెబుతున్నారు. పశువులు ఆరోగ్యంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, రైతు కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరుకుంటూ పూజలు నిర్వహించనున్నారు. దీంతో జిల్లాలోని పల్లెల్లో పొలాల అమావాస్య పండుగ ఆధ్యాత్మికతతో పాటు రైతు సంస్కృతికి అద్దం పట్టేలా సాగనుంది.

# వెంటనే కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించండి – పోతినేని సుదర్శన్




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు వెంటనే నిర్వహణకు అధికారులు, మంత్రులు పూనుకోవాలని సి పి ఎమ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం సుందరయ్య భవన్ లో జరిగిన పార్టీ ఖమ్మం డివిజన్ వర్క్ షాప్ లో సుదర్శన్ మాట్లాడారు. ఈ సంవత్సరం మే నెల 10 తేదికి పాలకవర్గం పరిపాలన ముగిసింది అని, ప్రజల సమస్యలు పరిష్కారం కావడానికి వెంటనే కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో పలు ప్రజా సమస్యలు పరిష్కారం కావడానికి ఇప్పుడు వున్న అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో అధికారాలు లేవు అని ప్రస్తుతం చాలా సమస్యలు నగర ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ లో రోజు వారీ ప్రజా సమస్యలపై ఎవరికి వారు ఇష్టారాజ్యంగా కొద్దిమంది అధికారులు వ్యవహరిస్తున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు.నగరంలో పలు అభివృద్ధి పనులు పూర్తి కావడానికి తగిన నిధులు లేకపోవడం పలు అభివృద్ధి పనులు పెండింగ్ లో వున్నాయి అని గుర్తు చేశారు. రైల్వే స్టేషన్ రోడ్ వెడల్పు పనులు, ఇల్లందు రోడ్ వెడల్పు పనులు, పి ఎస్ ఆర్ రోడ్ వెడల్పు పనులు, కొత్తగూడెం – అల్లీపురం రోడ్ వెడల్పు పనులు ఇలా నగరంలో అంతర్గత రోడ్లు పనులు పెండింగ్ లో వున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే తీగల వంతెన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. వాల్ ప్రాజెక్టు పనులు పూర్తి చేసి, స్థలం నష్టపోయిన వారికి 2003 చట్టం ప్రకారం నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఖమ్మం నగరంలో ప్రతి సమస్య పరిష్కారం వెనుక సిపిఎమ్ పార్టీ ఆందోళన వుంది అని, నగరంలో రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలపై నిలకడగా, పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో వుంటూనే పలు ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుంది అని తెలిపారు. భవిష్యత్తులో కూడా నగర ప్రజా సమస్యలపై పోరాటాలు చేసేది కేవలం సిపిఎం పార్టీ మాత్రమే అని స్పష్టం చేశారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బలమైన డివిజన్లల్లో పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. నగర ప్రజలు తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సుదర్శన్ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసురావు, మాదినేని రమేష్, బండారు రమేష్, దొంగల తిరుపతిరావు, భుక్యా శ్రీనివాసురావు, మీరా సాహెబ్, ఎస్ నవీన్ రెడ్డి, నాగుల మీరా, బోడపట్ల సుదర్శన్, బత్తల ఉపేంద్ర, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి నాగసులోచన, మాజీ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధ గుర్తింపు కల్పించాలి

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** గ్రామీణ, పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం చట్టబద్ధ గుర్తింపు కల్పించాలని టీఆర్పీఎస్ ఆర్ఎంపీ పీఎంపీ సీపీ ఈపీ సంఘం ప్రతినిధులు కోరారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వత్ నగర్ కమ్యూనిటీ హాల్ లో బుధవారం నిర్వహించిన అత్యవసర సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు వెంకటరెడ్డి, జీహెచ్ఎంసీ అధ్యక్షులు ఎండీ జఫ్ఫార్, మహిళా అధ్యక్షురాలు సునీత, కార్యదర్శి జయశ్రీ, బుచ్చిబాబు, డా.నందిని, డా ఖాన్ సాబ్,డా. చారీ, డా. శివరాజ్, డా అనిల్, డా. రాజు, డా. శ్రీనివాస్, డా పుందరికం, డా. అఖిల్ సాబ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ, జీవో 1273, జీ. ఓ.,428 జీ ఓ , 429 జీ.ఓ ప్రకారం ప్రభుత్వానికి రుసుము చెల్లించి శిక్షణ పొందిన వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. "ఇటీవల ఫేక్ డాక్టర్లపై చర్యలు తీసుకుంటామని పోలీసులు, వైద్యాధికారులు ప్రకటించడంతో పలువురు ఆర్ఎంపీ, పీఎంపీలలో ఆందోళన నెలకొందని, వారికి మనోధైర్యం కల్పించేందుకే ఈ సమావేశం నిర్వహించామని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2008 యాక్ట్ ప్రకారం తెలంగాణ కూ చెందిన 18 వేయిల మంది ఆర్ఎంపీ, పీ ఎం పీ పట్టణ మరియు గ్రామీణ వైద్యులు గా ప్రధమ చికిత్స చేసే సేవకులుగా గుర్తింపు ఆనాడు వచ్చింది.దాని ప్రకారం పారామెడికల్ పై సుమారుగా 40 వేయిల మంది ఆర్ఎంపీ,పీఎంపీ పట్టణ గ్రామీణ వైద్యులు గవర్నమెంట్ కూ 200 రూ, కట్టి వెయ్యి గంటలు సంవత్సరం పాటు శిక్షణ పొందినారు! ఇంకా కొందరు వెయిటింగ్ లిస్టులో ఉన్నారు! ప్రభుత్వము తక్షణమే ట్రైనింగ్ అయిన వారికి పరీక్ష పెట్టి సర్టిఫికేటు గుర్తింపు కార్డులు అందించాలని, మిగిలిన వారికి ట్రైనింగ్ ఇచ్చి పరీక్ష పెట్టి సర్టిఫికెట్ జారీ చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఐదు సంఘాలు ఏకతాటిపై కొచ్చి ఫెడరేషన్ గా ఏర్పాటయి,గ్రామీణ వైద్యుల పైన చేసే దాడులు, తనిఖీలు, కేసులు, అపి,పేరు మోసిన ఎం బీ బీ ఎస్ , పోలి క్లినిక్లు, హాస్పిటల్స్, దవాఖానాలను, అడిషనల్ క్వాలిఫికేషన్ పెట్టుకొని నడుపుతున్న వారిపైన ఇప్పటికీ ఒక కేసు కూడా బుక్కు కాలేదు, వారిపై ఎన్ఎంసి ఆడ ప్రకారం తనిఖీలు చేసుకోవచ్చు, కానీ పేదలకూ అతి తక్కువ ధరలతోటి నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్న ప్రజాసేవకులను కాదు అని డా ఎస్ వి ఆర్ అన్నారు. పట్టణ గ్రామీణ వైద్యులను భయభ్రాంతులకు గురిచేసి, హింసించవద్దని, పోలీస్ కేసులతోటి ఇబ్బందులు పెట్టొద్దని



ప్రభుత్వాన్ని కోరారు. ఈ వైద్య వ్యవస్థ అప్పుడప్పుడు వచ్చింది కాదు తరతరాల నుంచి అనుభవ వైద్యులచే, ఎంతో గొప్పగా ఆనాటి నలభై ఏళ్ల నుంచి వస్తున్న వ్యవస్థ, మేము కోరేది ఏమనగా వైద్యంపై అవగాహనపరిచి, ఒక పరిధిని గీసి ఆ పరిధిలో వైద్యం చేయమని చెప్తే, చేయడానికి రాష్ట్రంలో ఉన్న అందరు ఆర్ఎంపీలు ముక్తకంఠంతోటి ఏకమై ఆ పరిధిలోనే పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.దయచేసి ప్రభుత్వం వైద్యశాఖ, తక్షణమే దీన్ని పరిగణలోకి తీసుకొని ఈ వృత్తిమీద ఆధారపడి ఉన్న ప్రజా వైద్య సేవకులకూ న్యాయం చేయాలని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జీవో ద్వారా గుర్తింపు కల్పించినట్లే, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా తమ సమస్యను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణ గ్రామీణ వైద్యులను పల్స్ పోలియో, ఎయిడ్స్ అవగాహన, కుటుంబ నియంత్రణ, బోదకాలు వ్యాధులపై, మరి ఇతర ప్రభుత్వ ఆరోగ్య సంక్షేమ పథకాలలో ప్రజా ఆరోగ్యమే సేవగా భావించే పేద వైద్య సేవకులు గా ఉపయోగించుకొని, మాకు జీవనోపాధి, ప్రభుత్వానికి మంచి పేరు, ప్రజలకు సేవాభావంతో పనిచేసే విధంగా ఉపయోగించుకుంటే మరింత మంచిగుంటుంది అని సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. రాబోయే మరికొన్ని రోజుల్లో యాక్షన్ కమిటీ ఒకటి ఏర్పాటు చేసుకొని, పేదలకు, రోగులకు, బస్తీ దావకానాలు, పట్నం దావకానాలు, పల్లె దావకానాలు, పీ హెచ్ సీ సెంటర్లు, సబ్ సెంటర్స్ ఏ విధంగా అక్కడ డాక్టర్స్ సిబ్బంది పని విధానాన్ని ఎలా పని చేస్తుందో, ప్రజలకు సహాయపడుతుందో ఒక నివేదిక కూడా తయారు చేసి ప్రభుత్వానికి అందజేయడానికి యాక్షన్ కమిటీ సంఘ సేవకులుగా పనిచేస్తామని కొందరు ముందుకు వచ్చారని ఆయన అన్నారు.



## చందిప్ప గ్రామంలో అర్ధరాత్రి దొంగల బీభత్సం... వృద్ధురాలిపై కత్తులతో దాడి....

**తీవ్ర గాయాలతో వృద్ధురాలు ఆసుపత్రిలో చికిత్స... నలుగురు నిందితుల కోసం పోలీసుల గాలింపు**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం చందిప్ప గ్రామంలో బుధవారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. దోపిడీకి యత్నించి, అడ్డుకున్న చాకలి రుక్మమ అనే వృద్ధురాలిపై కత్తులతో దాడికి పాల్పడ్డారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాత్రి సుమారు 12:30 గంటల సమయంలో నలుగురు గుర్తుతెలియని వ్యక్తులు గ్రామ శివారులోని ఒక ఇంట్లోకి చొరబడ్డారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న చాకలి రుక్కమ్మ అనే వృద్ధురాలు వారిని గమనించి కేకలు వేయడంతో, దుండగులు ఆమెపై కత్తులతో దాడి చేశారు. ఈ దాడిలో వృద్ధురాలి ముఖంపై, మెడ భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. వృద్ధురాలి కేకలు విని చుట్టుపక్కల వారు పరుగున వచ్చేసరికి దొంగలు తప్పించుకున్నారు.

### వృద్ధురాలి పరిస్థితి విషమం:

తీవ్రంగా గాయపడిన వృద్ధురాలిని వెంటనే కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపినట్లు సమాచారం.ఘటనపై సమాచారం అందుకున్న శంకర్ పల్లి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. సీఐ రుద్వీర్ కుమార్ ఆధ్వర్యంలో క్లూస్ టీమ్ ను పిలిపించి వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నలుగురు నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాల ఫుటేజీని కూడా పరిశీలిస్తున్నారు.

### గ్రామంలో భయాందోళన:

ఈ దారుణ ఘటనతో చందిప్ప గ్రామంలో తీవ్ర భయాందోళన నెలకొంది. రాత్రి వేళల్లో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తాళం వేసిన ఇళ్లపై నిఘా ఉంచాలని, అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100కు లేదా శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.



## పెన్షన్లకు దరఖాస్తుల ఆహ్వానం....

**సెప్టెంబర్ 15లోగా దరఖాస్తు చేసుకోవాలి....**

**క్రైమ్ మిర్రర్ మియాపూర్ :** అర్హులైన లబ్ధిదారుల నుంచి వివిధ రకాల సామాజిక భద్రత పెన్షన్ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మియాపూర్ సర్కిల్-48, సిఎంసీ డిప్యూటీ కమిషనర్ తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అర్హత కలిగిన వారు సమీపంలోని మీ-సేవా కేంద్రాల ద్వారా అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2026 సెప్టెంబర్ 15 చివరి తేదీగా పేర్కొంటూ, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## క్రిష్ణగిరి పాదాల గుట్ట శ్రీ రాధాక్రిష్ణ ఆలయ క్షేత్రం.

**కర్త కర్మ క్రియ నరేష్ కుమార్ కు ఐదు వేల విరాళం.**

**రిటైర్డ్ టీచర్ నర్సింహారెడ్డి ని అభినందించిన సేవా ఫౌండేషన్.**



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** సనాతన ఆలయాల అభివృద్ధికి అలుపెరుగని మహా యజ్ఞం చేస్తున్న నరేష్ కుమార్ దేశ సేవ, దైవ సేవకు ముగ్ధుడైన రిటైర్డ్ టీచర్ నర్సింహారెడ్డి శుక్రవారం సాయంత్రం తన వంతు సహాయంగా రూపాయలు ఐదు వేలను శంకర్ పల్లి లోని నరేష్ కుమార్ కు చెందిన పాల షాపులో అంధచేయడం జరిగింది. ఈ సందర్భంగా టీచర్ దండు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ నరేష్ కుమార్ చిన్నప్పటి నుండి సేవా ధృక్పథం కల వ్యక్తి అని, ఎన్కతల శనీశ్వరుని గుడికి, మాంధాపురం లోని గుడికి ప్రచారం చేస్తూ, చందిప్ప మరకత శివలింగ నామ కరణ, పునరుద్ధరణ భక్తునిగా కోటి దీపోత్స రాష్ట్ర స్థాయ ఆవార్డును అందుకున్నారని కొనియాడారు. నరేష్ సేవలను చూసి ఇటీవల భాజాపా ఎండోమెంట్ సెల్ ధార్మిక సంస్థ కన్వీనర్ అన్నా వజ్జుల సూర్య ప్రాకాశ్ రావు, కో కన్వీనర్ నిరంజన్ దేశాయిలు నరేష్ కుమార్ కు రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ గా పదవిని ఇవ్వడం సంస్థకే గర్వ కారణం అన్నారు. పదేండ్ల కృషితో చందిప్ప మరకత శివాలయాన్ని అభివృద్ధి చేసిన నరేష్ పుణ్యమా అని సుమారు 50 కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందని, ఇది కారణ జన్మకే లభింస్తుందని అన్నారు. అనంతరం నరేష్ కుమార్ మాట్లాడుతూ సత్యమే జయతే అన్నట్లు ధర్మం కోసం పని చేస్తే ఇలాంటి అభివృద్ధికి ఎంతో మంది ముందుకు వస్తారని నేను చేస్తున్న సేవలకు నా కుటుంబం, నా మిత్రులు అండగా ఉన్నారని, ఈ కార్యక్రమంలో బుల్కాపూర్ కాళికామాత గుడి పూజారి రాంచందర్, పాల షాపు యజమాని పండరి నాథ్, స్వర్గీయ వెంకట్ రావు కుమారుడు బాబు, మురళీ క్రిష్ణ, మధు, నోముల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.